


"మీరెలాగూ నా కథ వేస్తారు కదా... నేను కూడా డబ్బు పంపాలా?"
అవటాని ఇద్దరు ముగ్గురు కథకులు ప్రశ్నించేరు.
"అవును... అలా పంపి ప్రచురణలో భాగస్వామ్యం పొందిన వారికి మాత్రమే
ఈ సంపుటి పంపబడుతుంది. ఇది మాసపత్రిక ప్రచురణకు సంబంధం లేకుండా
విడిగా ప్రచురింపబడుతున్న పుస్తకం కావడమే అందుకు కారణం" - జవాబు.

✪ ✪ ✪

ఖచ్చితంగా ఉచితప్రతి అందుకోదగ్గ అతి కొద్దిమంది ప్రముఖుల్లో నలుగురు
ఈ సంపుటి ప్రచురణలో ఐచ్ఛికంగా తమ భాగస్వామ్యానికి కూడా నొక్కించి
ఆచరణలో పెట్టడం అన్నది మాటలు రాని సందర్భం!

✪ ✪ ✪

ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో భాగస్వామ్యం పొందడానికి
మహా ద్వారం తెరవగానే రచనాభిమానులు అమితమైన ఉత్సాహం చూపిన కారణంగా
మొదట అనుకున్న ప్రణాళికను పునః రచించుకోవాల్సి వచ్చింది.
ఆ కారణంగా అనుకున్న విధంగా ఈ సంక్రాంతికి విడుదల చేయాలన్న
ఆలోచనను విరమించుకోవడం జరిగింది. మనకు పండుగలకు కొదవలేదు గదా!

✪ ✪ ✪

పునర్‌నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి తయారీలో 26% పని పూర్తయింది.
ప్రతీ నెలా ఈ శాతం వివరం ప్రకటించగలము.
ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని
తయారించి రచనాభిమానులకు అందజేయడానికి
శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని మనవి!

సంపుటి : 16
సంచిక : 12
మార్చి : 2017

# రచన
ఇంటింటి పత్రిక

298

పేజీలు : 100
వెల : ₹ 30/-

ముఖచిత్రం :: అష్టవిధ నాయికలు - 3. విరహోత్కంఠిత :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్

## కథ-కమామిషూ

సంపాదకీయం 5

## 'బాపు స్మరణీయం'

పేజీలు : 91 - 97
✪ విరహోత్కంఠిత : దేవులపల్లి కృష్ణశాస్త్రి:పఠాభి

### సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం - వసుంధర 11
జస్టిస్ ఫర్ సేల్ (అమ్మకానికి న్యాయం) - బీనాదేవి 55

### శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 298 - నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవితలు-కరుణాకర్ రేఖాచిత్రాలు 6-7
ఫేమిలో ఆల్బమ్ - మల్లాది వెంకట కృష్ణమూర్తి 29
సాహితీ వైద్యం - వసుంధర 67
ఉత్తరరచన 88

### కథలు

బస్... - సాయిరాం ఆకుండి 25
అం.... బా! - సిహెచ్. సీత 34
కథాపీఠం కథ ... పొడగట్లపల్లి సత్తెమ్మ - జొన్నలగడ్డ మార్కండేయులు 44
*ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...*
పాపం కనకారావు! - సీతాసత్య 48
స్కైప్‌లో... - బోడపాటి రమేష్ 52
కథాపీఠం కథ ...
హమ్మో, అంతర్జాతీయం! - సి. యమున 61
'సాయి' లీలలు - మృదులాంజలి 74
విమానం - పి.వి. శేషారత్నం 80

### కార్టూన్లు

జయదేవ్ 2

**వచ్చే సంచికలో కథకులు :**

**మేడపాటి శ్రీనివాస రెడ్డి : ఎన్.కె. నాగేశ్వరరావు తదితరులు**

ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై. వి. యన్. ఆర్. యన్. తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

# సంపాదకీయం

**ఇండియా పోస్టు వారి లీలలు** : నిబంధనల ప్రకారం, ప్రతీ నెలా, నిర్ణీత దరఖాస్తు నింపడంలో భాగంగా పత్రిక బరువు కూడా ఉదహరించాల్సి ఉంటుంది.

ఫిబ్రవరి సంచిక పోస్టు చేసేటప్పుడు వారికి ఓ అనుమానం వచ్చింది – పత్రిక కవరులో ఉంచుతారు కదా మరి దాని బరువు సంగతేమిటని.

కవరుతో కలిపే బరువు 145 గ్రాములుగా ఉదహరిస్తున్నట్లు చెప్పడం జరిగింది.

అయినా వారి ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషీన్ మీద కవరుతో కూడిన పత్రికను ఉంచగా అది 135 గ్రాములే చూపించిన తర్వాతగానీ వారి అనుమానం నివృత్తి కాలేదు.

అయినా ఆధీకృత టారీఫ్ ప్రకారం 200 గ్రాముల వరకూ రేటులో ఏ విధమైన మార్పు ఉండదు గదా అంటే దేని కదే అని సమాధానం. ప్రతీ నెలా ఏదో ఒక తకరారు పెట్టడం వారి కదో తుత్తి!

చివరికి కథ సుఖాంతమే అయింది – ఆ నెలకి.

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి** :

'మేము చందాదారులము... మేము కూడా విడిగా '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' కోసం భాగస్వామ్యం పొందాలా?' అని కొందరు రచనాభిమానులు అడిగేరు. ఈ విషయమై పలుమార్లు స్పష్టత ఇవ్వడం జరిగింది.

'పత్రిక వేరు... పుస్తకం వేరు' అని మరోమారు తెలియజేస్తు న్నాము.

ఈ నెల ఉత్తరరచనలో ఓ రచనాభిమాని 'రచన' ప్రారంభ సంచికలో ప్రచురింపబడిన కవన శర్మగారి 'మాయాబజార్' వ్యాసం గురించి ప్రస్తావించడం విశేషం!

పాతికేళ్లనాటి ఆ వ్యాసం వారి మనసు పొరల్లో నిలిచి ఉండడం...!!!

ఆ ఉత్తరం చూసిన మీదట ఆ వ్యాసాన్ని '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*' కోసం ఎంపిక చేసిన మా నిర్ణయం సరైన మార్గంలోనే పయనిస్తోందన్న విషయం అవగత మైంది.

తొలిసారి ఈ సంపుటి ఆలోచన చెప్పగానే మిత్రుడు చంద్ర, "ఎయిత్ వండర్' వేస్తున్నావా లేదా?' అని నిలదీశేడు. 'వెయ్యకుండా ఎలా ఉంటానోయ్?' అన్నది జవాబు.

నిజానికా కథకు తను బొమ్మ వేయలేదు. వేసింది గోపీ. అయినా ఆ కథ పట్ల చంద్ర ఏర్పరచుకున్న అభిప్రాయమది. తనకి మంచి కథలపట్ల అంత అభిమానం!

ఈ కబుర్లెందుకంటే రచనాభిమానులెవరికైనా ఫలానా కథ, వ్యాసం '*రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి*'లో తప్పని సరిగా రావాలనుకుంటే ఆ విషయం తెలియజేయ మని కోరడానికి.

వారు సూచించిన రచన ఇప్పటికే ఎన్నిక కాకపోయి ఉంటే మరోసారి పరిశీలించి తదనుగుణమైన సముచిత నిర్ణయం తీసుకోగలమని మనవి చేస్తున్నాము.


శాయి

**298**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి)



## పిడికెడు మనసు

చిన్ని చిన్ని ఆశల ఊయలలో విశ్రమిస్తుంది
పగటి కలల లోయలలో పిల్లి మొగ్గలేస్తుంది
వయసు పొద్దు వాలే వేళ బాల్యస్మృతులతో
క్రీడిస్తుంది.
సమస్యల సూరీడు వెంటాడుతుంటే
తోడొచ్చే నీడవుతుంది.
నేనున్నానన్న విశ్వాసమిస్తే
ఆకాశమంత ఎదుగుతుంది.
నమ్మకాలు వమ్మయినపుడు
అగాధాల్లోకి జారుతుంది.
ఎదురయ్యే ప్రతి ఎదకీ అంకితమౌతుంది.
బంధాలు పటాపంచలౌతుంటే
వెర్రి మోహం వేస్తుంది.
బ్రతుకు బాటని నిర్దేశించే పిడికెడు మనసు...
భాషలేని భావాల కౌగిలిలో బందీ!
నెరవేరని కోర్కెల చెరసాలలో ఖైదీ..!!

*(జూలై 1993)*

రేఖా-చిత్రాలు

# జీవితం ఒక ప్రవాహం



మట్టిని తాకిన మరుక్షణమే
పరిమళాల పంటలు పండించే
తొలకరి జల్లులాంటిది బాల్యం...
కేరింతలు, పులకింతలు తప్ప
తెరలుండవు... పొరలుండవు...!

నిరంతరం గర్జిస్తూ
పరవళ్ళు తొక్కుతూ, హోరెత్తించే
జలపాతం లాంటిది యౌవనం
హద్దులేని ఆవేశం తన మార్గం
సంఘర్షణ పథంలోనే తన ప్రయాణం!!

సాయంకాలం చిరుగాలికి అలవోకగా కదిలినా
నిశ్శబ్దంగా నిదురించే
అలల్లేని చెరువులాంటిది వృద్ధాప్యం
అట్టడుగుకి చూస్తే అనుభవాల నీటిమొక్కలు
అప్పుడప్పుడూ కదిలే జ్ఞాపకాల జలచరాలు..!!

*(నవంబర్ 2003)*

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2017 Signature of the Publisher.

## పజిలింగ్ పజిల్ - 296 :: 'కీ' సొల్యూషన్

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 కొ | త్త | 2 సం | 3 వ | త్స | 4 రం | | 5 రెం | డు | 6 వే | ల | 7 ప | 8 ది | హే | డు | |
| 9 త | ల | | 10 చీ | మ | | 11 జ | లి | బ | | డు | | 12 సు | ద్ధు | | | 13 సోం |
| 14 ను | ను | 15 పు | | 16 నం | 17 ది | ని | | | 18 ఊ | క | 19 దం | పు | | 20 ప | 21 సు | పు |
| వు | | 22 లో | కం | | వ్వే | | 23 చే | | రు | | డ | | 24 అ | | నా | |
| | 25 కై | మా | | 26 తె | | 27 క | ను | 28 మ | | 29 మ | గ | టి | మి | | 30 మీ | 31 సం |
| 32 చ | | 33 వి | 34 హో | ర | 35 ము | | | 36 గ | త్త | ర | | | 37 త్రా | ళి | | క్రాం |
| 38 లి | ప్త | | స్య | | 39 ద | గ్గ | 40 ర | | | 41 తు | 42 లా | మా | నం | | 43 అ | తి |
| చీ | | 44 అ | ప్రి | య | ము | | 45 స | వ | 46 రం | | వా | | 47 దం | 48 త్రా | లు | |
| 49 మ | హో | ల | య | | 50 తో | య | ము | | 51 భ | ద్ర | కా | ళి | | 52 ము | గ్గు | లు |

# 'రచన' రజతోత్సవం సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత 'రచన' సంచికలు చూసి నొచ్చుకుని, 'ఎందుకండీ ఇలా పడేశారు?' అనడిగేరు.

'సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను' అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

'వాటి ఖరీదు అంత కాదండీ' అంటే, 'పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!' అని రిటార్ట్ ఇచ్చేరు.

'అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన 'బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు' అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను' అని అనడంతో, ఆయన, 'భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!' అన్నారు.

'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ హైదరాబాద్' సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత 'రచన' సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

✪ 12 (సాదా + ప్రత్యేక) సంచికలు రు. 1000/- కి అందజేయగలం.

✪ ఈ అవకాశం దీపావళి, 2017 వరకు మాత్రమే!

✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!

✪ 'రచన' చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి 'రచన' తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.

✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.

✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని 'వేలు' పంపాల్సి ఉంటుంది.

✪ అభ్యర్థన అందిన పక్షం రోజులలో 12 సంచికలూ రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.

✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి మనుగడలో లేదు.

మల్టీ-సిటీ చెక్/డిడి టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన'

పేయబుల్ ఎట్ హైదరాబాద్ అండ్ సెంట్ టు :

1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044


అలసి ఆఫీసునించి ఇంటికి
రాగానే మీ మొదటి
అబ్బాయి స్వాగతం
చెప్పడం గుర్తుందా....
అల్లుడే మేనల్లుడు
చూడండి
ఆ మధురానుభూతి మళ్లీ కలుగుతుంది


పండగ వెళ్లినా
చుట్టాలు
వెళ్లలేదా?
వెళ్లరు!
అల్లుడే మేనల్లుడు
చూసినాగాని వెళ్లరు-
టిక్కెట్లు తొందరగా
తెప్పించడం మంచిది-


సంతోషము
సగము బలము
అల్లుడే మేనల్లుడు
చూడండి
అదియే
పూర్తి బలము

# శృంగారనాయికలు

**అ**ష్టవిధ నాయికల వర్గీకరణ మొట్టమొదట భరతముని (2వ శతాబ్దం–బిసి నుండి 2వ శతాబ్దం–ఎడి) సంస్కృతంలో రచించిన 'నాట్యశాస్త్రం'లో పేర్కొనబడినది. ఈ వర్గీకరణ వివరాలు తర్వాత రచనలైన 'దశరూపకం' (10వ శతాబ్దం), 'సాహిత్య దర్పణం' (14వ శతాబ్దం) మరియు ఇతర కామశాస్త్ర గ్రంథాలలో తెలిపాయి. కేశవదాసు హిందీలో రచించిన 'రసికప్రియ' (16వ శతాబ్దం)లో కూడా అష్టనాయికలను విశదీకరించిరి.

అష్టవిధ నాయికలు భారతీయ చిత్రకళ, సాహిత్యం, శిల్పకళ మరియు శాస్త్రీయ నృత్య సాంప్రదాయాలలో తెలుపబడ్డాయి.

మధ్యయుగపు చిత్రకళాఖండాలైన 'రాగమాల' చిత్రాలు అష్టవిధ నాయికలను ప్రముఖంగా చిత్రించాయి.

భారతీయ సాహిత్యంలో జయదేవుడు 12వ శతాబ్దంలో రచించిన 'గీతగోవిందం'లోను మరియు వైష్ణవి కవి 'వనమాలి' రచనలలో రాధ వివిధ నాయికల భూమిక పోషించ, నాయకుడిగా శ్రీ కృష్ణుడు కీర్తించబడ్డాడు.

## 3. విరహోత్కంఠిత

'విరహం వల్ల వేదనపడు నాయిక'

ఈమె ప్రియుడు పని కారణంగా ఇంటికి రాలేకపోయినప్పుడు విరహంతో బాధపడుతుంది.

ఈమెను పానుపు మీద కూర్చున్నట్లు లేదా నిలబడినట్లుగా లేదా వరండాలో నిలబడినట్లుగా చూపిస్తారు.



## 3. విరహోత్కంఠిత

విభుని దోతేర పంపిన ప్రియదూతిక
లెంతకు తిరిగిరా రేమొకాని –
ఘనుల సద్గోష్ఠిలో మునిగి యున్నాడని
వెరతురేమో స్వామి దరియుటకును;
నిప్పుల వర్షమై నిలువెల్ల దహియించు
నిలబడనీదు వెన్నెలల వాన;
అయ్యయో, మదనదేవా! మ్రొక్కుదాన, నా
పైననా ననతూపుపదనుబాకు?

అతనుడవు, నీవు పోగల వటకు, – వారి
ఉల్లమున జేరి నా మాట నూదగలవు;
చనుము – నా ప్రాణముల నిల్పు మని నెలంత
తల్లడిలు విరహోత్కంఠిత వలవంత

– దేవులపల్లి కృష్ణశాస్త్రి

# శృంగారనాయికలు

**శృం**గారంలో నాయకీ నాయకులను, వాళ్ల వాళ్ల లక్షణాలనుబట్టి పండితులు కొన్ని రకాలుగా విభజించారు.

ఈ సిద్ధాంతీకరణంలో శృంగార నాయకులు – 'అనుకూలుడు, దక్షిణుడు, ధృష్టుడు, శఠుడు' అని నాలుగు రకాలు మాత్రమే!

శృంగార నాయికలు మాత్రం 'అభిసారిక, వియోగిని, వాసకసజ్జిక, విప్రలబ్ధ, ఖండిత, ప్రోషితభర్తృక, కలహాంతరిత, స్వాధీనపతిక' అని ఎనిమిది రకాలు!!!

1967లో ఈ శృంగార నాయికల్ని శ్రీ పఠాభి కవిత్వీకరించగా, శ్రీ బాపు చిత్రరచన చేశేరు – 'సుధ' మాస పత్రిక ముఖచిత్రాల కోసం.

## 3. వియోగిని

*'వేళకు నాయకుడు జాగు సేయగా ఎడబాటు నోర్వక తమకపడునది'*


పఠాభి

ఆషాఢపు మబ్బు దండు
గగనమ్మంతటన్ నిండు
ప్రియుని బాసిన అభాగిని
చిద్వీణ గరుణ రాగిణ
దుర్నివారముగ మ్రోగ
నిండుగ కన్నీరు రేగ
విరహార్తయగు, వియోగి
కనుచుందం జనము లాగ
గగనమ్మంతటన్ నిండు
ఆషాఢపు మబ్బు దండు
ఇటులా విరహిణి దలంచు
ఆశని ఘోషణముల వించు
"ఏకాకిగా యిచ్చట
సమయంబే విధి పుచ్చుట
విభుడు వినా యింటి యందు
హా! నే యేలాగు నందు
సుఖవంతంబిక చచ్చుట"
అని పర్జన్యముల్ చిందు
ఆశని ఘోషణముల వించు
ఇటులా విరహిణి దలంచు



సుధ
సుచిత్రమాస పత్రిక
జూలై–ఆగస్టు, 1967

విరహ కాతర తన్వంగి
వ్యధతోబల్కు నీ భంగి
"కఠోరుడా సుమసాయక
మహోరిచే బడనీయక
రక్షింపగరా, బిరాన
నేను చావనున్న దాన
ఓ నాదు ప్రాణనాయక!"
అనుచు గద్గద స్వరాన
వ్యధతో బల్కు నీభంగి
విరహకాతర తన్వంగి
మూగు మీంటి మబ్బు మూక
సూది కయిన సందులేక
ప్రకృతి జల భృదవగుంఠిత
తన మాదిరి సుఖలుంఠిత
ప్రక్కన గన్నేరు దండ
నుండుట నశ్రువుల గుండ
గనుచున్ విరహోత్కంఠిత
మబ్బుల నిట్టూర్పు చుండ
సూదికయిన సందులేక
మూగు మింట మబ్బు మూక




స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యడ్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు – 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు – 500 020




సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక(1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం నాలుగు వందల పేజీలలో చూపించ బూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలుంటాయి – ఆ నేపథ్య వివరణతో.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి. అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ! శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయ్యే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

ఈ సంపుటి మామూలు పత్రికగా కాకుండా ప్రత్యేకంగా పుస్తక రూపంలో 'మంచి కాగితం'తో వెలువడుతుంది. ఇప్పటి ఉజ్జాయింపు అంచనా ప్రకారం ఈ సంపుటి 1/4 డెమి సైజులో 400 వందల పేజీలకు తగ్గదనుకుంటున్నాము.

ఖర్చు మూడు లక్షల పైమాటే!

'రచన'ను ఇన్నేళ్లుగా అక్కున చేర్చుకుని నిలబెట్టిన వారు రచనాభిమానులైన పాఠకులేనన్నది నిర్వివాదాంశం! అందుకే వారిని కూడా తప్పకుండా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం కలిగింది. ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్నాము.

1, 5, 10, 15, 20 సంఖ్యలలో ఒకదానిని నూటపదహారు రూపాయలకు ముందు చేర్చి ఈ క్రతువులో భాగస్వామ్యం పొందవచ్చును. రచనాభిమానులు పెద్ద మనసుతో వితరణ చూపి ఈ సంపుటిని సొంతం చేసుకోగలరనే ఆశాభావం! ఆ విధంగా ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో రచనాభిమానులు సైతం పాలు పంచుకోవచ్చును.

మీరందించబోయే పౌష్టికాహారం శ్రీహేవిళంబి ఉగాది నాటికి అందితే చాలు!

విదేశాల్లో ఉన్న రచనాభిమానులకు వారి ఇండియా చిరునామాకి మాత్రమే ఈ సంపుటి పంపగలము.

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' విడుదల తేదీ ప్రకటన కొరకు వేచి చూడగలరు.

పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మావంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో భాగస్వామ్యం కోసం మీరు పంపదలచిన విరాళాలు మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 'ఎమ్/ఎస్. రచన' పేరిట పంపగలరు.*